# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్-బిఎస్ఎన్ఎల్

(గుర్తింపు పొందిన మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్-రిజిష్టర్డ్ నెం. 4906)

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్-విజయవాడ

*సర్క్యులర్ నెం. 01/2018* *తేది : 26.01.2018*

**కార్మికులందరికీ 69వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**

**1. ది: 30.01.2018 నుండి ఆల్ ఇండియా, సర్కిల్ మరియు జిల్లాలలో ఆందోళన:-** ది: 30.01.2018 నుండి జిల్లా స్థాయి నుండి ఆల్ ఇండియా స్థాయిలలో ఆందోళన ప్రారంభమగును. దీనికి సంబంధించిన ఆల్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్ ది: 12.01.2018న డాట్ కు మరియు సి.ఎం.డి. - బి.ఎస్.ఎన్.ఎల్‌కు నోటీసు ఇచ్చుట జరిగింది.

**వివరములు:-**

**ఎ) ది: 30.01.2018 నుండి ఐదు రోజుల పాటు ఆల్ ఇండియా, సర్కిల్, జిల్లాలలో సత్యాగ్రహములు.**

జిల్లాలలో ది: 30.01.2018 నుండి 3.02.2018 వరకు ఐదు రోజుల పాటు సత్యాగ్రహములు నిర్వహించవలయును. ఈ కార్యక్రమములు ఆల్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్ కలిపి సంయుక్తముగా నిర్వహించవలయును. జిల్లాలలో రెండు, మూడు రోజుల ముందు ఆల్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్ కలసి సమావేశమై కార్యక్రమములు విజయవంతము చేయుట గురించి చర్చించి నిర్ణయములతో ముందుకు సాగి విజయవంతము చేయవలయును. ప్రతి జిల్లా కేంద్రములలో ఈ ఐదు రోజులలో టెంటు వేసి ప్రతి యూనియన్ నుండి కొంతమంది చొప్పున, కొంత కొంత సమయము చొ॥న కూర్చోవలయును. సెలవులు పెట్టవలసిన అవసరము లేదు. కార్యక్రమములు పూర్తి రోజులు అనగా ఉదయం గం.10.00 ల నుండి సాయంత్రం గం. 5.00ల వరకు నిర్వహించవలయును. టెంటులో యూనియన్స్ వారిగా షిఫ్టులు వారిగా ఉండే విధముగా చూడవలసినదిగా జిల్లా కార్యదర్శులను కోరుచున్నాను. టెంటులో 10 నుండి 5 గం॥ల వరకు అన్ని యూనియన్స్ అన్ని సమయములలో ఉండవలయును. ఒక్కొక్క యూనియన్‌కు సంబంధించిన సభ్యులు సమయమును బట్టి మారవలయును. కార్యక్రమము విజయవంతము అయ్యేవిధముగా తగు తర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను. ఇదేరకమైన కార్యక్రమము సర్కిల్ కేంద్రములలో కూడా జరుగును.

**బి) ది:30.01.2018నుండి నిరవధికముగా అన్ని స్థాయిలలోను వర్క్ ఎకార్డింగు టు రూల్ అమలు చేయవలయును.**

కేంద్రములోని అన్ని యూనియన్స్ మరియు అసోసియేషన్స్ ఇచ్చిన పిలుపును అనుసరించి అన్ని జిల్లాలు మరియు సర్కిల్స్ లోను ది: 30.01.2018 నుండి నిరవధికముగా వర్క్ ఎకార్డింగ్ టు రూల్ అమలు చేయవలయును. దీనిని అనుసరించి పరిమితి మేరకు పని చేయవలయును. అందరు సంతకములు పెట్టి లేక బయోమెట్రిక్ మిషన్స్‌లో వేలిముద్రలు వేసి మాత్రమే ఈ కార్యక్రమములో పాల్గొనవలయును. జిల్లా కార్యదర్శులు ఆయా యూనియన్స్ సభ్యులను పరివేక్షించుచూ ఉండవలయును. గం.5.30 ని॥లు దాటిన తరువాత ఎట్టి పరిస్థితులలోను పని చేయకూడదు. తక్షణ సమాచారము కొరకు సర్కిల్ యూనియన్స్‌తో సంప్రదింపులతో ఉండవలయును.

**సి) మాసివ్ సంచార్ భవన్ మార్చ్:-** ది: 23.02.2018 మాసివ్ సంచార్ భవన్ మార్చ్ కలదు. జిల్లా కార్యదర్శిలందరు ఈ కార్యక్రమము విజయవంతము చేయవలయును. ఈ కార్యక్రమము కూడా ఆల్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్ సంయుక్తము ఇచ్చిన కార్యక్రమము. ముందుగానే టిక్కెట్లు రిజర్వ్ చేసుకొని ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవలసినదిగా మనవి చేయుచున్నాను.

......2....,

**డి) డిమాండ్స్ :-** ఎ) ది: 01.01.2017 నుండి 15% ఫిట్‌మెంట్‌తో 3వ వేతన సవరణ (బి) పెన్షన్ రివిజన్ సెటిల్‌మెంట్ (సి) 2వ వేతన సవరణలో మిగిలిన సమస్యలు సెటిల్‌మెంట్ (2) టవర్‌కంపెనీ ఆపుదల.

**2) వదంతులు:-** ప్రస్తుతము దేశంలో అనేక రకములు అయిన వదంతులు వేగముగా సామాజిక మాధ్యమములలో ప్రచారములు సాగుచున్నవి. వాటిని వేటిని నమ్మవద్దు. అని మనవి చేయుచున్నాము. 58 సం॥ల వయస్సుకు రిటైర్‌మెంటు కుదింపు, 10% ఫిట్‌మెంటుతో డాట్ రికమెండేషన్స్ అనేవి నిజాలు కావు. ఏమైన ఖచ్చితమైన సమాచారము ఉన్నట్లయితే మన యూనియన్ వెబ్‌సైట్ ద్వారా తెలియపర్చబడును. వెబ్‌సైట్‌లో లేని సమాచారము నమ్మవద్దు.

**3) 3వ వేతన సవరణ- ప్రస్తుత పరిస్థితి:-** 3వ వేతన సవరణలో పూర్వపు పరిస్థితికి- ప్రస్తుత పరిస్థితికి పెద్ద తేడా లేదు. 15% ఫిట్‌మెంట్‌తో బి.ఎస్.ఎన్.ఎల్. రికమెండ్ చేసి డాట్ కు పంపగా, డాట్ దానిని పరిశీలించుటకు ఒక కమిటీని వేసినది. ఆ తరువాత ముందుకు వెళ్ళలేదు. డి.పి.ఇ. ది: 24.11.2017న విడుదల చేసిన మార్గదర్శకములు మార్పు చేయవలసినదిగా కోరుచూ ఎన్.ఎఫ్.టి.ఇ. గౌరవ ప్రధానమంత్రి మోడి గార్కి ది: 22.12.2017న పిటీషన్ పెట్టుట జరిగినది. అయిననూ పరిస్థితిలో మార్పులేదు. ది: 30.01.2018 నుండి జరిగే ఆందోళన అనంతరం జరుగు పరిణామములపై పరిస్థితి ఆధారపడియుండును.

**4) టవర్ కంపెనీ:-** డాట్ టవర్ కంపెనీకు శ్రీ అమిత్‌యాదవ్, ఐ.ఎ.ఎస్.ను ఛైర్‌పర్సన్‌గా అప్పాయింట్ చేయుట జరిగినది. టవర్ కంపెనీని వ్యతిరేకించుచున్న పరిస్థితులలో ఈ నియామకం జరిగినది. ఇది కేంద్ర క్యాబినేటు నిర్ణయమునకు వ్యతిరేకము. మన ఆందోళనతోపాటు న్యాయపరమైన అంశాలను కూడా ఆల్ ఇండియా నాయకత్వములో గల జె.ఎ.సి. పరిశీలించుచున్నది.

**5) గుర్తింపు పొందిన యూనియన్స్‌కు ఫార్మల్ మీటింగ్స్:-**

గుర్తింపు పొందిన రెండు యూనియన్స్‌కు ఎల్.సి.యం.లు, సి.సి.యం.లు నిర్వహించమని ప్రత్యక్ష ఆదేశములు ఉన్నప్పటికి ఇవి చాలా ప్రదేశములలో అమలు జరుగుటలేదు. కారణం ఏదో ఒక యూనియన్ నుండి నామినేషన్స్ ఇవ్వకపోవడం, ఎజెండా మేనేజ్‌మెంట్‌కు ఇవ్వకపోవడం. తత్ఫలితముగా కౌన్సిల్ నిర్మాణ ఆశయం దెబ్బతినుచున్నది. కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి క్వాటర్లీ రిపోర్టు ఇవ్వమని కార్పోరేటు ఆఫీసు ఆదేశములు ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. ఫలితముగా సమస్యలు అపరిష్కృతముగా ఉంటున్నాయి. కనుక ఈ విధమైన పరిస్థితిలో గుర్తింపు పొందిన యూనియన్స్‌కు వేరు వేరుగాగాని, సంయుక్తముగా గాని, ఫార్మల్ మీటింగు ఏర్పాటు చేయవలసినదిగా కార్పోరేటు ఆఫీసు ది: 19.01.2018న సి.జి.ఎం.లకు ఆదేశములు విడుదల చేయుట జరిగినది. ఇది మన యూనియన్‌కు చాలా ఉపయోగము. కొన్ని ఎస్.ఎస్.ఎ లలో ఇప్పటికి ఎల్.సి.యం.ల నిర్మాణము జరుగలేదు. అటువంటి చోట్ల కేవలం మన యూనియన్‌కు మాత్రమే ఫార్మల్ మీటింగ్సు ఏర్పాటు చేయించుకొని సమస్యలు పరిష్కరించుకొనుటకు మార్గము ఏర్పడినది. ఈ ఆర్డర్స్‌ను ది: 19.01.2018న ఎ.పి. సర్కిల్ యూనియన్ వెబ్‌సైట్‌లో పెట్టుట జరిగినది. అవసరమైన జిల్లా కార్యదర్శిలు డౌన్‌లోడ్ చేసుకొని, మేనేజ్‌మెంట్ వద్దకు వెళ్ళి ఫార్మల్ మీటింగ్స్ ఏర్పాటు చేయించుకొనవలయును.

**6) గుర్తింపు పొందిన యూనియన్ ఆఫీసులకు టెలిఫోన్ మరియు బ్రాడ్‌బ్యాండ్ సౌకరము:-**

గుర్తింపు పొందిన జిల్లా యూనియన్స్‌కు టెలిఫోన్ మరియు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించవలసినదిగా కోరుచూ కార్పోరేటు ఆఫీసు ది: 20.12.2017న ఆర్డర్స్ విడుదల చేయుట జరిగినది. ఈ ఆర్డర్సును సర్కిల్ యూనియన్ సప్లై చేసిన డైరీ (పేజీ -32) లో ప్రింటు చేయుట జరిగినది. ది: 22.12.2017న యూనియన్ వెబ్‌సైటులో పెట్టుట జరిగినది. కావున జిల్లా కార్యదర్శిలు జిల్లా యూనియన్స్‌కు ఈ సౌకర్యము పొందగలరు. 2% గల యూనియన్స్‌కు ఈ సౌకర్యం యూనియన్ ఆఫీసులు ఇచ్చిన చోట మాత్రమే కల్పించవలయును.

**7) డైరీలు సప్లై:-** ఈ సంవత్సరము మనము గెలిచిన, విశాఖ, పశ్చిమ గోదావరి జిల్లా మరియు శ్రీకాకుళం జిల్లాలకు మాత్రమే యూనియన్ డైరీలు సప్లై చేయుటకు మేనేజ్‌మెంట్ ఆర్డర్ ఇచ్చుట జరిగినది. ఆయా జిల్లాలతోపాటు ప్రతిజిల్లా కార్యదర్శికి 10 డైరీలు మరియు యూనియన్ క్యాలెండర్సుకు సప్లై చేయుట జరిగినది.

**8) ఆర్.టి.పి. కేసు:-** 1981-83 మధ్యకాలంలో షార్ట్ డ్యూటీ ఆపరేటర్స్ / క్లర్క్స్/టెలిగ్రాఫి క్లర్క్స్‌గా జాయిన్ అయిన వారిని రెగ్యులర్ చేయించే దిశగా ప్రయత్నించి 1983లో ఆర్.టి.పి. (రిజర్వ్‌డ్ ట్రైన్డ్ పూల్) గా ట్రైనింగుకు పంపించి వారికి గుర్తింపు తీసుకువచ్చిన యూనియన్ ఎన్.ఎఫ్.టి.ఇ. 1985-86లో రెగ్యులర్ ఆపరేటర్స్‌గా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగము ఇప్పించి యూనియన్ ఎన్.ఎఫ్.టి.ఇ. కాని వీరి ఆర్.టి.పి. సర్వీసును పరిగణనలోనికి తీసుకొని రెగ్యులర్ సర్వీసుకు కలపవలసియున్నది. ఆ దిశగా ప్రయత్నములు చేసినప్పటికి సఫలీకృతము కాలేదు. కాని కేరళరాష్ట్రంలో పాలక్కాడ్‌లోని శ్రీ పొతరన్ (హెచ్.ఆర్.నెం. 198912529)కు అతని యొక్క ఆర్.టి.పి. సర్వీసును అన్ని విధముల వర్తించే విధముగా ఆర్డర్ ఇచ్చుట జరిగినది. ఈ ఆర్డర్‌ను హైకోర్టు అఫ్ హోల్డ్ చేయుట జరిగినది. దీనిపై ఆధారపడి అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్ కూడా ఇచ్చుట జరిగినది. తరువాత ఎ.పి. సర్కిల్ యూనియన్ దీనిని ఆర్.టి.పి. ఆపరేటర్స్ అందరికి వర్తింపు చేయవలసినదిగా కోరుచూ కార్పోరేటు ఆఫీసు డైరెక్టర్ (హెచ్.ఆర్) లో టేక్ ఆఫ్ చేయుట జరిగిన విషయం అందరికి తెలియును. ఇపుడు ఈ విషయము ఎన్.ఎఫ్.టి.ఇ. తరుపున నేషనల్ కౌన్సిల్‌లో రెండవ ఐటంగా ఇచ్చుట జరిగినది. 36వ నేషనల్ కౌన్సిల్‌లో చర్చ జరిగిన అనంతరం కార్పోరేటు ఆఫీసు / నేషనల్ కౌన్సిల్ నిర్ణయమును అనుసరించి తదుపరి చర్యలు తీసుకొనబడును అని తెలియపర్చుచున్నాము. కావున ఆర్.టి.పి. కి సంబంధించిన ఉద్యోగులు అందరూ గమనించగలరు. ఈ విషయమునకు జిల్లా కార్యదర్శిలు తగు ప్రచారము కల్పించవలయును.

ధన్యవాదములతో....

ఇట్లు
భవదీయుడు
(సిహెచ్. చంద్రశేఖరరావు)
సర్కిల్ కార్యదర్శి

**ఎన్.ఎఫ్.టి.ఇ. -జిందాబాద్**

**కార్మికుల ఐక్యత - వర్ధిల్లాలి**

**బి.ఎస్.ఎన్.ఎల్. - లాంగ్‌లివ్**